18 JAN 2021

# SAKSHI

# బీజేపీ నామినేటెడ్ ఎమ్మెల్యే శంకర్ మృతి

యానాం: పుదుచ్చేరి అసెంబ్లీలో ముగ్గురు నామినేటెడ్ ఎమ్మెల్యేల్లో ఒకరైన ఎంజీ శంకర్(70) సోమవారం గుండె పోటుతో ఆయన స్వగృహంలో మృతి చెందారు. ఆయన బీజేపీ నుంచి నామినేటెడ్ ఎమ్మెల్యేగా 2017 జూలైలో కేంద్రహోం శాఖ ద్వారా నియమితులయ్యారు. అప్పట్లో అసెంబ్లీలో ప్రమాణ స్వీకారానికి అప్పటి స్పీకర్ వైద్యలింగం నిరాకరించడంతో ఎల్జీ కిరణ్‌బేడీ కలుగజేసుకుని రాజ్‌నివాస్‌లో ప్రమాణస్వీకారం చేయించి, ప్రత్యేక సీట్లను కేటాయించాలని ఆదేశించారు. ఆయన పుదుచ్చేరి రాష్ట్ర బీజేపీ కోశాధికారిగా కూడా కొనసాగుతున్నారు. ఈమేరకు ఎమ్మెల్యే శంకర్ మృతిపై ఎల్జీ కిరణ్‌బేడీ, సీఎం నారాయణసామి, స్పీకర్ శివకొలిందు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సామినాథన్, అసెంబ్లీ కార్యదర్శి మునిసామి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

**యానాం బీజేపీ ఆధ్వర్యంలో నివాళులు**

నామినేటెడ్ ఎమ్మెల్యే శంకర్ మృతిపై బీజేపీ యానాం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బీజేపీ యానాం శాఖ అధ్యక్షుడు పెమ్మాడి దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యులు కనకాల రామదాసు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు వీరనాగ కృష్ణ, సురేష్ పాల్గొన్నారు.



**యానాం బీజేపీ ఆధ్వర్యంలో దివంగత నామినేటెడ్ ఎమ్మెల్యే శంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్యకర్తలు**

## కందసామికి మంత్రి 'మల్లాడి' సంఘీభావం



**దీక్ష చేస్తున్న మంత్రి కందసామిని కలిసిన మంత్రి మల్లాడి కృష్ణారావు**

యానాం: ఎల్జీ కిరణ్‌బేడీ వైఖరిని నిరసిస్తూ గత ఆరు రోజులుగా పుదుచ్చేరి అసెంబ్లీ హాలు వద్ద నిరసన దీక్ష నిర్వహిస్తున్న పుదుచ్చేరి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కందసామిని ఆదివారం పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కలుసుకుని దీక్షకు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందసామి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి 15 ఫైల్స్‌ను ఎల్జీ కిరణ్‌బేడీ ఆమోదించడంలేదని, తక్షణం వాటిని ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే డిమాండ్లను చర్చించి, చర్యలు తీసుకోవాలని కోరారు.

## మన సంప్రదాయాలను కాపాడుకోవాలి



**విజేతలకు బహుమతులు అందజేస్తున్న వ్యాపారవేత్త తోటరాజు**

యానాం: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరం గుర్తించుకునేలా వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సీతమ్మపేటలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ యువత క్రీడారంగంలో నైపుణ్యాన్ని ప్రదర్శించేలా కృషి చేయాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా యువకులకు నిర్వహించిన క్రికెట్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, రంగవల్లుల పోటీల విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు పుదుచ్చేరి బడ్జెట్ సమావేశం

- శాసనసభలో మంత్రి మల్లాడికి సత్కారం

యానాం: పుదుచ్చేరి శాసన సభ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశం సోమవారం ఉదయం 10.15 గంటలకు జరుగనుంది. ముఖ్యంగా ఫిబ్రవరి నెలఖరులో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో జనవరికి సంబంధించి ప్రభుత్వ అదనపు ఖర్చులకు గాను సభలో ఓట్ ఆన్ అకౌంట్‌ను ప్రవేశపెట్టేందుకు సభ సమావేశం కానుంది. అదేవిధంగా పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి, యానాం శాసన సభ్యుడు మల్లాడి కృష్ణారావు శాసన సభ్యుడిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న రజతోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించనున్నారు. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి మునిసామి ప్రకటనలో పేర్కొన్నారు.

# ANDHRA JYOTHI

18 JAN 2021

## నేడు పుదుచ్చేరి బడ్జెట్ సమావేశం

### మంత్రి మల్లాడికి సత్కారం

యానాం, జనవరి 17: పుదుచ్చేరి శాసనసభ ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశం సోమవారం ఉదయం 10.15గంటలకు జరగనుంది. ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో జనవరి నెలకు సంబంధించి ప్రభుత్వ అదనపు ఖర్చులకు సభలో ఓట్‌ఆన్ అకౌంట్‌ను ప్రవేశపెట్టేందుకు సభ సమావేశం కానుంది. ఎమ్మెల్యేగా 25ఏళ్లు, ఇటీవల మూడో సారి ఉత్తమ శాసన సభ్యుడిగా మల్లాడి కృష్ణారావు అవార్డు అందుకున్న సందర్భంగా పుదుచ్చేరి 14వ శాసనసభ ఆయనను ఘనంగా సత్కరించనుంది. ఈమేరకు శాసన సభ కార్యదర్శి మునిసామి ఒక ప్రకటనలో తెలిపారు.

# ENADU

18 JAN 2021

## నామినేటెడ్ ఎమ్మెల్యే మృతికి సంతాపం

యానాం: పుదుచ్చేరి భాజపా నామినేటెడ్ ఎమ్మెల్యే, పార్టీ కోశాధికారి కేజీ శంకర్(71) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. యానాంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం సంతాపసభ నిర్వహించి, స్థానిక నాయకులు నివాళులర్పించారు. భాజపా నాయకులు పెమ్మాడి దుర్గాప్రసాద్, కనకాల రామదాస్ తదితరులు పాల్గొన్నారు.

18 JAN 2021
ANDHRA PRABHA

## విజేతలకు బహుమతులు అందజేసిన తోట

**యానాం, ప్రభన్యూస్ ః** యా నాం నియోజకవర్గంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన క్రీడా పోటీల్లో విద్యార్థులకు ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు బహుమతులు అందజేశారు స్థానిక సీతంపేట గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు క్రీడలకు వయసుతో సంబంధం లేదని వ్యాయామం వల్ల ఆరోగ్యం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని ఇటువంటి కార్యక్రమాల వల్ల గ్రామస్తులందరూ




కలిసికట్టుగా కులమతాలకు అతీతంగా ఒకే కుటుంబంలో సభ్యుల్లా క్రీడల్లో పాల్గొనటం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు అనంతరం క్రికెట్ , లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, రంగవల్లి ,తదితర పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మల్లవరపు దయానంద్ తప్న తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో ఎమ్మెల్యే మృతి



**యానాం, ప్రభన్యూస్ ః** కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి నామినేటెడ్ ఎమ్మెల్యే కేజి శంకర్ శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. పుదుచేర్చిలోని ఆయన స్వగృహంలో ముఖ్యమంత్రి వి నారాయణస్వామి , మాజీ ముఖ్యమంత్రి రంగస్వామి, మంత్రులు, ఎమ్మెల్యేలు పలు కుల సంఘాల నాయకులు ,నాయకులు, అభిమానులు నివాళులర్పించారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అకాల మృతికి చింతిస్తూ స్థానిక బిజెపి నాయకులు దుర్గాప్రసాద్ కనకాల రాందాసు తదితరులు శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

PRAJA SAKTHI
18 JAN 2021

## శంకర్ మృతికి సంతాపం

ప్రజాశక్తి -యానాం

పుదుచ్చేరికి చెందిన బిజెపి నాయకులు కెజి.శంకర్ మతికి పలువురు సంతాపం తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బిజెపి యానాం అధ్యక్షులు పెమ్మాడి దుర్గాప్రసాద్, బిజెపి పుదుచ్చేరి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనకాల రామదాసు ఆధ్వర్యంలో సంతాపం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.